అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

సోమవారం 30 , డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :277 | పేజీలు :05

రూ. 24.70 కోట్లు

- ఏడాదిలో సైబర్ నేరగాళ్లు దోచిన సొత్తు
- రికవరీ రూ. 1.29 కోట్లు మాత్రమే..
- బాధితులకు అందించాల్సింది రూ. 23.41 కోట్లు
- ఆందోళన కలిగిస్తున్న వార్షిక నేర గణాంక నివేదిక

02

తెలంగాణకు ఆత్మబంధువు

- మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి
- కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్
- శాసనసభలో సీఎం సంతాప తీర్మానం
- మాజీ ప్రధానికి అసెంబ్లీ ఘన నివాళి

03

12:30 డెడ్‌లైన్

- అశ్లీల నృత్యాలకు అనుమతి లేదు
- ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీటీమ్స్‌తోపాటు పెట్రోలింగ్
- ప్రశాంతంగా న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలి
- ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

04

కాలచక్రం గిర్రున తిరిగింది. మరికొద్ది గంటల్లోనే క్యాలెండర్ మారబోతోంది. ఎన్నో జ్ఞాపకాలు వదిలి 2024 వెళ్లిపోతోంది. కోటి ఆశలు మోసుకొచ్చేందుకు 2025 సిద్ధమైంది. గడిచిన ఏడాది వదిలిన తీపిచేదుల కలబోతలను గుర్తు చేసుకునే సమయమిది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చోటుచేసుకున్న ప్రధాన ఘటనలను ప్రజలు నెమరువేసుకుంటున్నారు. ముఖ్యంగా పోలీస్ డిపార్ట్‌మెంట్ విషయానికి వస్తే 2024 పలు సంచలనాలకు వేదికైంది. ఉమ్మడి జిల్లాలో ఇద్దరు ఎస్సైలు, ఓ కానిస్టేబుల్ ఆత్మహత్య కలకలంరేపాయి. లైంగిక ఆరోపణల నేపథ్యంలో పలువురిపై ఫోక్సో, అట్రాసిటీ కేసులు నమోదవడంతోపాటు ఓ ఎస్సైను సర్వీస్ నుంచి తొలగించడం డిపార్ట్‌మెంట్‌ను కుదిపేసింది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- పోలీస్ డిపార్ట్‌మెంట్ పరువుతీసిన పలువురు అధికారులు
- కమిషనరేట్ పరిధిలో సీఐలపై ఫోక్సో కేసులు
- మరో సబ్ ఇన్‌స్పెక్టర్‌పై వేధింపులు, అట్రాసిటీ కేసు
- విధుల నుంచి కాళేశ్వరం ఎస్సై శాశ్వతంగా తొలగింపు

2024లో మరిచిపోలేని ఘటనలు

- 2024లో ఉమ్మడి జిల్లాలో మాయని మచ్చగా ఘటనలు
- రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం
- కలకలం రేపిన ఆత్మహత్యలు
- ఇద్దరు ఎస్సైలు, కానిస్టేబుల్ సూసైడ్..

02

వివాదాలు విషాదాలు

తుపాకీతో చోరీలు

- ఐదుగురు నిందితుల అరెస్ట్.. పరారీలో మరొకరు
- తుపాకీ, రెండు తూటాలు, ఐదు సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం
- మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఘటన
- వివరాలు వెల్లడించిన ఎస్పీ రాంనాథ్ కేకన్

05

పది మంది ఐపీఎస్‌ల బదిలీ

- ఏఎస్పీలకు స్థానచలనం
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

04

సత్య నాదెళ్లతో భేటీ

- మైక్రోసాఫ్ట్ అధినేతను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- హైదరాబాద్‌లోని నాదెళ్ల నివాసంలో సమావేశం
- సీఎం వెంట సీఎస్, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి

05

సోమవారం
30.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- పోలీస్ డిపార్ట్‌మెంట్ వరుసుతీసిన పలువురు అధికారులు
- కమిషనరేట్ పరిధిలో సీఐలపై ఫోక్సో కేసులు
- మరో సబ్ ఇన్‌స్పెక్టర్‌పై వేధింపులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు
- విధుల నుంచి కాళేశ్వరం ఎస్సై శాశ్వతంగా తొలగింపు
- 2024లో ఉమ్మడి జిల్లాలో మాయని మచ్చగా ఘటనలు
- రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం
- కలకలం రేపిన ఆత్మహత్యలు
- ఇద్దరు ఎస్సైలు, కానిస్టేబుల్ సూసైడ్..

వి వాదాలు షాదాలు

2024లో మరిచిపోలేని ఘటనలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: కాలచక్రం గిర్రున తిరిగింది. మరికొద్ది గంటల్లోనే క్యాలెండర్ మారబోతోంది. ఎన్నో జ్ఞాపకాలు వదిలి 2024 వెళ్లిపోతోంది. కోటి ఆశలు మోసు కొచ్చేందుకు 2025 సిద్ధమైంది. గడిచిన ఏడాది వదిలిన తీపిచేదుల కలబోతలను గుర్తు చేసుకునే సమయమిది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చోటుచేసుకున్న ప్రధాన ఘటనలను ప్రజలు నెమరువేసుకుంటున్నారు. ముఖ్యంగా పోలీస్ డిపార్ట్‌మెంట్ విషయానికి వస్తే 2024 పలు సంచలనాలకు వేదికైంది. ఉమ్మడి జిల్లాలో ఇద్దరు ఎస్సైలు, ఓ కానిస్టేబుల్ ఆత్మహత్య కలకలంరేపాయి. లైంగిక ఆరోపణల నేపథ్యంలో పలువురిపై ఫోక్సో, అట్రాసిటీ కేసులు నమోదవడంతోపాటు ఓ ఎస్సైను సర్వీస్ నుంచి తొలగించడం డిపార్ట్‌మెంట్‌ను కుదిపేసింది.

రివాల్వర్ తో కాల్చుకొని వాజేడు ఎస్సై..

తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ సూసైడ్‌కు పాల్పడం పోలీస్‌శాఖలో కలకలంరేపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలం వెంకటేశ్వర్లపల్లెకు చెందిన హరీష్ డిసెంబర్ 2న పూసూరు గోదావరి బ్రిడ్జి సమీపంలోని ఓ రిసార్ట్‌లో ఆత్మహత్య చేసుకోవడం హాట్ టాపిక్ అయింది. ప్రేమ, వ్యక్తిగత వ్యవహారాలే ఎస్సై ఆత్మహత్యకు కారణమని ఉన్నతాధికారులు నిర్ధారించారు. నిందితురాలైన యువతిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

పురుగుల మందుతాగి అశ్వారావుపేట ఎస్సై..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ సూసైడ్ అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేటకు చెందిన శ్రీనివాస్ ఉన్నతాధికారుల వేధింపులు భరించలేక జూన్ 30న పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. వారంపాటు చికిత్స పొందుతూ జూలై 7న మృతిచెందాడు. ఉన్నతాధికారుల వేధింపులు, సహచర సిబ్బంది అవమానాలు తట్టుకోలేకే ఆత్మహత్య చేసుకుంటున్నానని వాంగ్మూలం ఇచ్చారు. ఎస్సై వాంగ్మూలం ఆదారంగా బాధ్యులైన సీఐ, నలుగురు కానిస్టేబుళ్లపై అట్రాసిటీ కేసు నమోదు చేయడం తెలిసిందే.

మానుకోటలో ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

మహబూబాబాద్ కలెక్టరేట్‌లోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద అక్టోబర్ 13న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గుడిబోయిన శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడు. 1990 బ్యాచ్‌కు చెందిన శ్రీనివాస్ 2016 నుంచి మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయంలోనే విధులు నిర్వర్తిస్తున్నాడు. కలెక్టరేట్‌లో ఉన్న వీఈఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు డ్యూటీలో ఉన్న ఆయన తన గన్‌తో కాల్చుకుని మరణించారు.

సీఐ రవికుమార్ పై ఫోక్సో కేసు..

హన్మకొండ జిల్లా కాజీపేట పోలీస్ స్టేషన్‌లో అక్టోబర్ 24న సీఐ రవికుమార్‌పై ఫోక్సో కేసు నమోదవడం కమిషనరేట్ పరిధిలో కలకలంరేపింది. ఓ అపార్ట్ మెంట్లో నివసిస్తున్న ఇన్స్పెక్టర్ రవికుమార్ అదే ప్రాంతంలో ఉంటున్న బాలికపై కన్నేసి అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. బాలిక తప్పించు కుని తల్లికి విషయం చెప్పగా ఆమె ఫిర్యాదు మేరకు కాజీపేట పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు.

కాళేశ్వరం ఎస్సైపై వేటు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్ తన సర్వీస్ రివాల్వర్ చూపించి తోటి మహిళా కానిస్టే బుల్‌ను బెదిరించి ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఆర్టికల్ 311 ప్రకారం జూన్ 19న ఎస్సై భవానీసేన్‌ను సర్వీసు నుంచి శాశ్వతంగా తొలగించడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయా శంమైంది.

సీఐ బండారి సంపత్ పై ఫోక్సో కేసు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న సీఐ బండారి సంపత్ కేయూ పరిధిలో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆమెకు తెలియకుండా కూతురు పైనా కన్నేసి అత్యాచారంచేశాడు. బాధితురాలు పోలీసు లను ఆశ్రయించగా కాకతీయ యూనివర్సిటీ పీఎస్‌లో ఆయనపై మార్చి 22న ఫోక్సో కేసు నమోదుచేశారు. గతంలో తాను ఎస్సైగా పనిచేసిన స్టేషన్లోనే ఫోక్సో కేసు నమోదవడం అప్పట్లో హాట్ టాపిక్ అయింది.

ఎస్సై అనిల్ పై అట్రాసిటీ, వేధింపుల కేసు

కేయూ పోలీస్ స్టేషన్‌లో పని చేసిన ఎస్సై అనిల్ మరో ప్రభుత్వశాఖలో పనిచేస్తున్న ఉద్యోగిని లైంగిక వేధింపులకు గురి చేశాడు. సదరు మహిళ భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు సుబేదారి పీఎస్‌లో జనవరి 23న ఎస్సై అనిల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు, వేధింపుల కేసు కూడా నమోదైంది. బాధ్యత కలిగిన ఎస్సై ఇలా ప్రవర్తించడం ఇప్పుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో చర్చనీయాంశ మైంది.

చెక్కులను అందజేస్తున్న పెండెం రామానంద్

ప్రజారోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్

అక్షర దర్బార్, నర్సంపేట: ప్రజారోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పీసీసీ సభ్యుడు పెండం రామానంద్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, కొల్లూరి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, పైండ్ల పవన్, వజినపల్లి లక్ష్మయ్య, శ్రీరామోజు రమేష్, కాసుల రాజు, రంగోజు వెంకటేశ్వర్లు, తుముగంటి వీరచారి కొలువుల స్వామి, అందె రంజిత్, కాట రాహుల్, కొలువుల రాజు, మండ హరీష్, దిడ్డి రంజిత్, దిడ్డి రవి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

రూ. 24.70 కోట్లు

- ఏడాదిలో సైబర్ నేరగాళ్లు దోచిన సొత్తు
- రికవరీ రూ. 1.29 కోట్లు మాత్రమే..
- బాధితులకు అందించాల్సింది రూ. 23.41 కోట్లు
- ఆందోళన కలిగిస్తున్న వార్షిక నేర గణాంక నివేదిక
- తమిళనాడుకు చెందిన కిలాడీ జంట అరెస్ట్ ..
- రాయపర్తి బ్యాంక్ దోపిడీ దొంగల ఆట కట్టించిన పోలీసులు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరగాళ్లు బరి తెగిస్తున్నారు. ఈ ఏడాది సైబర్ నేరగాళ్ల బారిన పడి ప్రజలు పోగోట్టుకున్న సొమ్ము అక్షరాల రూ. 24. 70 కోట్లు. పోలీసులు రూ. 1.29 కోట్లు రికవరీ చేయగా ఇంకా రూ. 23.41 కోట్లు రికవరీ చేయాల్సి ఉంది. ముందుస్తు చర్యలతో గతేడాదితో పోలిస్తే సైబర్ నేరాల సంఖ్య తగ్గినా .. దొంగలు దోచిన సొత్తు గణనీయంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. సీపీ అంబర్ కిషోర్ ఝా రిలీజ్ చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నేర గణాంక నివేదిక – 2024 ఇదే విషయాన్ని స్పష్టంచేస్తోంది. 2023లో మొత్తం సైబర్ నేరాలు 1091 నమోదుకాగా, 2024లో ఆ సంఖ్య 771కి తగ్గింది. అయితే.. గతేడాది దోచిన సొత్తు మొత్తం రూ. 18.71 కోట్లు ఉండగా, ఈ ఏడాది అది రూ. 24.70 కోట్లుకు పెరగడం గమనార్హం. ఈ ఏడాది సైబర్ నేరాల్లో అత్యధికంగా షేర్ మార్కెట్ మోసాలు, పార్ట్‌టైం ఉద్యోగాలు, డిజిటల్ అరెస్టు, నకిలీ కస్టమర్ కేర్ సర్వీస్‌లు, క్రెడిట్ కార్డు మోసాలు ఉన్నట్లు సమాచారం.

ప్రైవేటు ఉద్యోగులే టార్గెట్

దేశంలోనే సైబర్ నేరాల్లో టాప్–5 లో ఉన్న తెలంగా ణలో.. బాధితులు ఈ ఏడాది ఏకంగా రూ.1,866.9 కోట్ల సొమ్మును పోగొట్టుకున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రికవరీలు మాత్రం పట్టుమని పదిశాతం

కూడా లేకుండా.. రూ.176.71 కోట్లకు పరిమితం కావడం గమనార్హం. రూ.244.56 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) అధికారులు ఫ్రీజ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనూ సైబర్ నేరాల బాధితుల్లో అధికంగా అక్షరాస్యులు, ప్రైవేటు ఉద్యోగులే ఉంటున్నారని సమాచారం. ఈ ఏడాది నమోదైన మొత్తం కేసుల్లో ఎక్కువ మంది బాధితులు ప్రైవేటు ఉద్యోగులే. వీరిలో చిరుద్యోగులు మొదలు.. సాఫ్ట్‌వేర్ నిపుణుల దాకా ఉన్నారు. మిగతా బాధితుల్లో స్వయం ఉపాధిలో ఉన్నవారు, వ్యాపారులు, విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు, గృహిణులు, ఇతరులు ఉన్నట్లు సీఎస్‌బీ నివేదిక చెబుతోంది.

నిందితుల అరెస్ట్

దేశవ్యాప్తంగా రూ. 150కి పైగా కేసులు నమోదై సైబర్ నేరాల ద్వారా రూ. 15 కోట్ల మేర బాధితుల నుంచి కొల్లగొట్టిన తమిళనాడుకు చెందిన కిలాడీ జంట జస్విల్, ప్రీతిలను వరంగల్ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న వీరినుంచి చెక్ బుక్‌లు, డెబిట్, క్రెడిట్ కార్డులు, మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి మోసపూరిత లావాదే వీలు జరగకుండా నిందితుల బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వరంగల్ జిల్లా రాయపర్తి బ్యాంక్ దోపిడీ కేసును తక్కువ సమయంలోనే చేధించారు. నిందితుల నుంచి రూ. 1.98 కోట్ల విలువ చేసే సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

సూర్య నాయక్ తండా గ్రామాన్ని

ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- మాజీ సర్పంచ్ భూక్య రమేష్
- మొదటి టర్మ్ లోనే ప్రజల మనస్సు చూరగొన్న రమేష్
- మళ్లీ ఆయనే సర్పంచ్ కావాలంటున్న గ్రామస్తులు

అక్షర దర్బార్,శాయంపేట : కొంతమంది నాయకులు ప్రజాసేవకై తమ జీవితాన్ని అంకితం చేస్తారు. అలాంటి కోవకే చెందిన వ్యక్తి సూర్యనాయక్ తండా మాజీ సర్పంచ్ భూక్య రమేష్. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధే ధ్యేయంగా గ్రామస్తుల మన్ననలు పొందుతూ, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయించి అందరి తలలో నాలుకలా ఉంటున్న మాజీ సర్పంచ్ భూక్య రమేష్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ గ్రామస్తుల మన్నలను పొందుతున్నాడు. గడిచిన ఐదుదేళ్లలో గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసి ప్రజల మదిలో నిలిచారు.

పంచాయతీ ఏర్పాటులో కీలక పాత్ర

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. సూర్య నాయక్ తండా గ్రామం గంగిరేణి గూడెం గ్రామపంచాయతీకి హామ్లేట్ గ్రామంగా కొనసాగేది. ఈ క్రమంలో గత ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్న క్రమంలో భూక్య రమేష్ సూర్యనాయక్ తండాను పంచాయతీగా ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో తండా పంచాయతీకి జరిగిన మొదటి ఎన్నికల్లో గ్రామస్తులంతా ఒక్క తాటిపై ఉండి సర్పంచ్ పదవికి భూక్య రమేష్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం, హరితహారం, పల్లె ప్రకృతి వనంలో ప్రజలను భాగస్వాములుగా చేస్తూ గ్రామ అభివృద్ధికి తనవంతుగా ఎంతో కృషి చేశారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా వైకుంఠధామాన్ని నిర్మించి, డంపింగ్ యార్డులను ఏర్పాటు చేయడమే కాకుండా రోడ్డుకిరువైపులా పచ్చని మొక్కలను నాటి గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతలో కీలకంగా పని చేశారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
: మాజీ సర్పంచ్ భూక్యా రమేష్

తండా ప్రజల ఆశీస్సులతో గ్రామ యూత్ నాయకుల సహకారంతో పెద్దల దీవెనలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే భాగ్యం కలిగించాలని కోరుతున్నా.. సూర్య నాయక్ తండా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చదిద్దడమే తన లక్ష్యం.. తండా ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుంటా, గొంతులో ప్రాణం ఉన్నంతవరకు సూర్యనాయక్ తండా ప్రజలకు సేవ చేస్తా..

921 మంది ఓటర్లు

- పన్నెండు పోలింగ్ కేంద్రాలు
- వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ తుది ఓటరు జాబితా వెల్లడి

అక్షరదర్బార్, జనగామ: వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం పరిధిలోని జనగామ జిల్లాలో 12 మండలాల వారీగా 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 921 ఓటర్లు ఉన్నారు. ఇందులో భాగంగా పురుష ఓటర్లు 556, స్త్రీలు 365 మంది ఉన్నారు. జనగామ నియోజకవర్గ పరిధిలో పురుష ఓటర్లు 284, మహిళా ఓటర్లు 193గా మొత్తం 477 మంది ఓటర్లున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో పురుష ఓటర్లు 38, మహిళా ఓటర్లు 34తో మొత్తం 72 మంది ఓటర్లున్నారు. దేవరుప్పుల మండలంలో పురుష ఓటర్లు 30, మహిళా ఓటర్లు 15గా మొత్తం 45 మంది ఓటర్లున్నారు. కొడకండ్ల మండల పరిధిలో పురుష ఓటర్లు 19, మహిళా ఓటర్లు 12తో మొత్తం 31 మంది ఓటర్లున్నారు. తరిగొప్పుల మండలంలో పురుష ఓటర్లు 8, మహిళలు 8గా మొత్తం 16 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే జాఫర్గడ్ మండల పరిధిలో పురుష ఓటర్లు 10, మహిళా ఓటర్లు 14తో మొత్తం 24 మంది ఓటరు ఉన్నారు. బచ్చన్నపేట మండలంలో పురుష ఓటర్లు 38, మహిళలు 28గా మొత్తం 66 మంది ఓటర్లున్నారు. ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలో పురుష ఓటర్లు 44, మహిళా ఓటర్లు 21తో మొత్తం 65 మంది ఓటర్లు ఉన్నారు. నర్మేట మండలంలో పురుష ఓటర్లు 20, మహిళలు 7గా మొత్తం 27 మంది ఓటర్లు ఉన్నారు. రఘునాథపల్లి మండల పరిధిలో పురుష ఓటర్లు 25, మహిళా ఓటర్లు 15తో మొత్తం 40 మంది ఓటర్లున్నారు. లింగాల ఘనపురం మండలంలో పురుష ఓటర్లు 29, మహిళలు 14గా మొత్తం 43 మంది ఓటర్లు ఉన్నారు. చిల్పూర్ మండల పరిధిలో పురుష ఓటర్లు 11, మహిళా ఓటర్లు 4తో మొత్తం 15 మంది ఓటర్లున్నారు.

అరుణ ఫర్టిలైజర్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ ఎరువుల దుకాణం అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను అరుణ ఫర్టిలైజర్ షాప్ యజమాని గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు

పేకాటరాయళ్లు అరెస్టు

-ఇద్దరు వ్యక్తులు అరెస్టు, మరో ఇద్దరు పరారు

అక్షర దర్బార్, శాయంపేట : గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని శాయంపేట పోలీసులకు అప్పగించారు. మండలంలోని మాందారి పేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన విశ్వసనీయమైన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పేకాడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారిలో ఇద్దరు వ్యక్తులను పరారైనట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. వారి నుండి రూ.8100 నగదు, ప్లే కార్డులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వివరించారు. దాడిలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఎస్సైలు రంజిత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లను పట్టుకున్న పోలీసులు

శాంతి భద్రతలు అదుపులోనే..

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే
- జిల్లాలో క్రైం రిపోర్టు విడుదల

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో క్రైం రేటు స్వల్పంగా పెరిగిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతం అయ్యామని, జిల్లాలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 2024 సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రైం రిపోర్టును ఎస్పీ వివరించారు. 2024లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ ఫోర్స్ మెంట్ వర్క్, నేరాల నియంత్రణకు తీసుకున్న ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై మీడియా సమావేశంలో వివరించారు. సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, నేరాలను నివారించడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పౌరుల భద్రత, శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. గత సంవత్సరం డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పాటు, 2024 సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరిస్తూ పార్లమెంటు ఎన్నికలు, వీవీఐపీ, ఇతర విఐపిల పర్యటనలు, వివిధ పండుగల సమయంలో కట్టుదిట్టమయిన చర్యలు తీసుకున్నట్టు ఎస్పి తెలిపారు. గతేడాది జిల్లా పరిధిలో 3062 కేసులు నమోదవ్వగా, ఈ ఏడాది డిసెంబర్ 27 వరకు 3306 కేసులు నమోదు అయ్యాయని ఎస్పీ వివరించారు.జిల్లాలో డ్రగ్స్, గంజాయిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీలు సంపత్ రావు, నారాయణ నాయక్, ఇన్ స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

- న్యూఇయర్ వేడుకలను ప్రశాంతగా జరుపుకోవాలి

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31 వేడుకలు, న్యూఇయర్ వేడుకల సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి 12:30 గంటల వరకు వేడుకలను పూర్తి చేసుకోవాలని, తర్వాత కొనసాగిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

12:30 డెడ్ లైన్

- అశ్లీల నృత్యాలకు అనుమతి లేదు
- ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీటీమ్స్‌తోపాటు పెట్రోలింగ్
- ప్రశాంతంగా న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలి
- ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: 31న అర్ధరాత్రి 12:30 గంటల లోపు న్యూ ఇయర్ వేడుకలను ముగించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తగా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఈమేరకు సీపీ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసుల తోపాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీటీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. సంస్కృతిక కార్యక్రమాల కోసం నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని, అశ్లీల నృత్యాలకు అనుమతి లేదన్నారు. కార్య క్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగిం చడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్ప వన్నారు. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో చిక్కితే జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదన్నారు. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్లేవారిని ఇబ్బందికి గురిచేస్తే సదరు వాహనదారులకు తిప్పలు తప్పవ న్నారు. ప్రజలకు ఇబ్బందులను గురిచేసేలా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలను నిర్వహిస్తే చర్యలు తప్పవని, ఆంక్షలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీపీ హెచ్చరించారు.

బరితెగింపు

- లేడీ కానిస్టేబుల్‌తో ఎస్సై వివాహేతర సంబంధం
- చంపేస్తానంటూ భార్యకు బెదిరింపులు !
- భర్త నుంచి ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు
- నల్గొండ కలెక్టరేట్ ఎదుట బాధితురాలి ఆందోళన
- పోలీస్ శాఖలో కలకలంరేపిన ఘటన





అక్షరదర్బార్, నల్గొండ: నేరాలను అదుపు చేయాల్సిన పోలీసులు వక్రబుద్ధితో తప్పటడుగులు వేస్తున్నారు. ఇల్లీగల్ దందాలు, అక్రమ సంబంధాలతో డిపార్ట్‌మెంట్ పరువు బజారుకీడుస్తున్నారు. ఇటీవల వాజేడు ఎస్సై హరీష్ హనీ ట్రాప్‌లో చిక్కుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అన్నీ తెలిసిన ఎస్సై హరీష్.. ఓ అమ్మాయి వలలో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఓ మహిళ వలలో చిక్కుకున్న మెదక్ జిల్లాకు చెందిన సాయిరామ్ అనే హెడ్ కానిస్టేబుల్ పరువు పోతుందని భయపడి ఆదివారం ఉదయం చెట్టుకు ఉరేసుకొని ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా.. నల్గొండ జిల్లాలో ఓ ఎస్సై తప్పటడుగులు వేశాడు. అప్పటికే పెళ్లై భార్య ఇద్దరు పిల్లలు ఉన్నా.. ఓ లేడీ కాని స్టేబుల్‌తో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఆమెతోనే ఉంటూ భార్యకు నరకం చూపిస్తున్నాడు. దీంతో బాధి తురాలు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయటంతో పాటుగా.. నల్గొండ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగడం కలకలంరేపింది.

అసలు ఏం జరిగింది..?

వివరాల్లోకి వెళితే.. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండ లానికి చెందిన జాల మహేందర్ టాస్క్‌ఫోర్స్ ఎస్సైగా జిల్లాలోనే విధులు నిర్వహిస్తున్నాడు. మహేందర్‌కు గతంలోనే జ్యోతి అనే మహిళతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. సాఫీగా సాగుతున్న సంసారం లోకి ఓ లేడీ కానిస్టేబుల్ ఎంటరైంది. నల్గొండ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఓ యువతితో ఎస్సైకి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా వివాహేతర సంబంధానికి దారితీ సింది. ఈ క్రమంలో భార్యకు తెలియకుండా ఆమెతో కాపురం కూడా పెట్టాడు. లేడీ కానిస్టేబుల్‌కు సైతం గతంలోనే పెళ్లై ముగ్గురు పిల్లలు ఉండగా వారికి దూరంగా ఉంటూ ఎస్సైతో సంబంధం కొనసాగిస్తున్నట్లు సమాచారం. చాలాకాలం తర్వాత.. భార్య జ్యోతికి విషయం తెలియడంతో భర్త, సదరు లేడీ కానిస్టేబుల్‌ను ఆమె నిలదీసింది. దీంతో ఎస్సై మహేందర్ కాళ్లబేరానికి వచ్చాడు. తాను అనుకోని పరిస్థితుల్లో ఈ ఉచ్చులో చిక్కుకున్నానని.. భార్యను నమ్మించే ప్రయత్నం చేశాడు. భార్య జ్యోతి వినిపించుకోకపోటవంతో చంపే స్తానంటూ బెదిరించాడు. లేడీ కానిస్టేబుల్ సైతం జ్యోతిని బెదిరింపులకు గురిచేసింది. దీంతో వారి నుంచి ప్రాణహాని ఉందని జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను వాళ్లు ఎలాగూ చంపేస్తారని.. అంతకు ముందే తామే చనిపోతామని చెప్పింది. ఈ మేరకు కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వాలని జిల్లా పోలీసులను కోరింది. ఈ మేరకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిరసనకు దిగింది. తనను మోసం చేసిన భర్త మహేందర్, లేడీ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని కుటుంబంతో కలిసి ఆందోళనకు దిగింది. ఈ వ్యవహారం ప్రస్తుతం నల్గొండ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో హాట్ టాఫిక్‌గా మారింది.

హత్య కేసు నిందితుల అరెస్ట్

- భూ వివాదంతోనే హత్య
- వివరాలు వెల్లడించిన సీఐ

మాట్లాడుతున్న సీఐ నాగార్జున రావు

అక్షర దర్బార్,కాటారం : కాటారం మండలకేం ద్రంలోని ఇప్పలగూడెంలో ఈనెల27వ తేదీన జరిగిన హత్య కేసు నిందితులు సోదరి పవన్,లింగయ్య,శోభలను అరెస్ట్ చేసినట్లు కాటారం సీఐ నాగార్జున రావు తెలిపారు.సోమ వారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో హత్య కేసు నిందితులను మీడియా ముందు ప్రవే శపెట్టి వివరాలను వెల్లడించారు.కాటారంలోని ఇప్పలగూడెంకు చెందిన దొంగిరి బుచ్చయ్యకు అదే కాలనీకి చెందిన సోదారి లింగయ్యల మధ్య 30 గంటల లావణ పట్ట భూమి విషయంలో గత కొన్నేళ్లుగా భూవివాదం నడుస్తుంది.ఆ భూమిని లింగయ్య సాగుచేసుకుందామనుకుని దున్నినప్పుడల్లా దొంగిరి బుచ్చయ్య అడ్డుపడు తుండేవాడు.దీంతో పెద్దమనుషుల మధ్య పంచా యతీలు జరిగినా భూవివాదం సద్దుమణుగకపో వడంతో వారి ఇరువురి కుటుంబాల మధ్య వైరం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో భూవివాదాన్ని మనసులో పెట్టుకున్న సోదారి పవన్, లింగయ్య, శోభలు పథకం ప్రకారం హత్య చేయాలనే ఉద్దేశ్యంతో బుచ్చయ్యపై విచరక్షణ రహితంగా దాడిచేసి హత్య చేసి పరారయ్యారు.నిందితులను కాటారం లోని ట్రైబల్ స్కూల్ వద్ద అదుపులోకి విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లుగా సీఐ వెల్ల డించారు.అనంతరం సీఐ నాగార్జున రావు మాట్లాడుతూ భూమి,వ్యక్తిగత వివాదాలు ఉన్న వ్యక్తులు వాటిని సామరస్యంగా పరిష్కరించుకో వాలని చట్టాన్ని చేతిలోకి తీసుకుని నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణ

కులమతాలకు అతీతంగా ఉండాలి

- తహసీల్దార్ సత్యనారాయణ

అక్షర దర్బార్, శాయంపేట : ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా ఉండాలని శాయంపేట తహసీల్దార్ కల్వల సత్యనారా యణ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలోని దళిత కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వ హించగా ముఖ్యఅతిథిగా తహసీల్దారు సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు అధి కారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సై జక్కుల పరమేష్, ఎన్పీడీసీఎల్ ఏఈ చందులాల్, ఏపీఎం శ్రీధర్ రెడ్డి,ఆర్ఐ రమేష్, సీసీ కేదారి పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

అక్షర దర్బార్, మహాదేవపూర్: మండల కేంద్రానికి చెందిన ఎండి ఇంతియాజ్, పెద్దంపేట గ్రామానికి ప్రవీణ్ ల మొబైల్లు పోగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి బాధి తులకు అందజేసినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. మొబైలు గుర్తించడంలో కృషిచే సిన కానిస్టేబుల్ నాగేంద్ర ప్రసాద్ ను ఎస్సై అభినందించగా తమ మొబైల్ లు అందించిన ఎస్సై కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇద్దరు ఎస్సైల బదిలీ

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో ఇద్దరు ఎస్సైలు బదిలీ అయ్యారు. ఈమేరకు సోమవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీచేశారు. ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న యూ నర్సింహా రావు సీసీఆర్బీకి బదిలీ కాగా ఐటీ కోర్ లో ఎస్సైగా పని చేస్తున్న పీ రాజ్‌కుమార్ మడికొండ పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యారు.

పది మంది ఐపీఎస్ ల బదిలీ

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 10 మంది ఏఎస్పీలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను ట్రాన్స్పర్ చేసినట్లు తెలంగాణ పోలీస్ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉట్నూరు అదనపు ఎస్పీగా కాజల్, దేవరకొండ అదనపు ఎస్పీగా మౌనిక, భువనగిరి అడిషనల్ ఎస్పీగా రాహుల్‌రెడ్డి, ఆసిఫాబాద్ అడిషనల్ ఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి అడిషనల్ ఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ అడిషనల్ ఎస్పీగా చేతన్ నితిన్, భద్రాచలం అడిషనల్ ఎస్పీగా విక్రాంత్‌కుమార్, కరీంనగర్ రూరల్ అడిషనల్ ఎస్పీగా శుభమ్ ప్రకాష్, నిర్మల్ అడిషనల్ ఎస్పీగా రాజేష్ మీనా నియమితులయ్యారు. అంకిత్‌కుమార్‌ను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాంనాథ్ కేకన్

తుపాకీతో బెదిరించి చోరీలు..

- ఐదుగురు నిందితుల అరెస్ట్.. పరారీలో మరొకరు
- తుపాకీ, రెండు తూటాలు, ఐదు సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం
- మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఘటన
- వివరాలు వెల్లడించిన ఎస్పీ రాంనాథ్ కేకన్

అక్షరదర్బార్, మహబూబాబాద్: తుపాకీతో సంచరిస్తూ చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో సీరోలు మండలం చింతపల్లికి చెందిన అందె గోపి, రాజస్థాన్‌కు చెందిన ప్రవీణ్ భారతి, కేసముద్రం మండలం పెనుగొండకు చెందిన మాధవపెద్ది శ్రీకాంత్‌రెడ్డి, చింతపల్లికి చెందిన దొంతగాని సందీప్, భట్టుపల్లికి చెందిన మెరుగు సిద్దార్థ ఉన్నారు. నిందితుల నుంచి ఒక తుపాకీ, రెండు బుల్లెట్లు, ఐదు సెల్‌ఫోన్లతోపాటు వాహనం స్వాధీనపర్చుకున్నారు. మరో కీలక నిందితుడు రాజస్థాన్‌కు చెందిన ఇమ్రాన్‌ఖాన్ పరారీలో ఉన్నారు. ఈమేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టారు. మానుకోట రూరల్ సీఐ సర్వయ్య కథనం ప్రకారం.. 2020లో గంజాయి కేసులో గంజాయి కేసులో సీరోలు మండలం చింతపల్లికి చెందిన అందె గోపి, రాజస్థాన్‌కు చెందిన ప్రవీణ్ భారతి రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లగా అక్కడ వీరికి కేరళకు చెందిన జయరాం, ఒడిషాకు చెందిన చంద్రశేఖర్ పరిచయం అయ్యారు. చంద్రశేఖర్‌తో జయరాం తనకు బిజినెస్ పరంగా ఒక తుపాకీ కావాలని అడగ్గా.. ఇద్దరూ అందె గోపీని సంప్రదించారు. గోపీ రాజస్థాన్‌కు చెందిన ప్రవీణ్ భారతిని చెప్పగా.. అతడు రాజస్థాన్‌కు చెందిన ఇమ్రాన్‌ఖాన్ వద్ద గోపీకి ఒక తుపాకీ, రెండు బుల్లెట్లు ఇప్పించాడు. తర్వాత చంద్రశేఖర్ వద్దని చెప్పడంతో దాన్ని అమ్మేందుకు కారులో తిరగుతున్నారు. ఈక్రమంలోనే కేసముద్రం వద్ద అనుమానాస్పదంగా పట్టుబట్టారు. తనిఖీలు చేయగా.. తుపాకీ, రెండు తూటాలు లభ్యమయ్యాయి. నిందితులను విచారించగా.. అసలు విషయం చెప్పి, ఈక్రమంలోనే రెండు చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. దీంతో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న మానుకోట రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్, సీసీఎస్ ఎస్సై తెహర్ బాబాతోపాటు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

వాహనాల తనిఖీ

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మహాదేవపూర్ బస్టాండ్ జంక్షన్ లో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రతి వానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహన ధ్రువపత్రాలు సరిగా లేని వాటిని సీట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. మహాదేవపూర్,కాళేశ్వరం ఎస్సైలు పవన్ కుమార్, చక్రపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇతని కిలోలు సివిల్ మరియు టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

సత్య నాదెళ్లతో సీఎం భేటీ

- మైక్రోసాఫ్ట్ అధినేతను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ లోని నాదెళ్ల నివాసంలో సమావేశం

అక్షరదర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రపంచ టెక్ దిగ్గజ మైక్రోసాఫ్ట్ సంస్థ చైర్మన్ & సీఈవో సత్య నాదెళ్లతో భేటీ అయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి సీఎం హైదరాబాద్‌లోని నాదెళ్ల నివాసంలో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనే తమ నిబద్ధతను కొనసాగిస్తామని సత్య నాదెళ్ల తెలిపారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు తగినట్లు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే విషయంలో ముఖ్యమంత్రి దార్శనికతను సత్య నాదెళ్ల ప్రశంసించారు. ప్రజా ప్రభుత్వం తలపెట్టిన నైపుణాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతల కల్పనవంటి అంశాలు హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్ నగరాల్లో ఉంచగలవని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు.

పెట్టుబడుల విస్తరణపై కృతజ్ఞతలు

హైదరాబాద్‌లోని తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటని, ప్రస్తుతం 10,000 మందికి ఉపాధి కల్పిస్తోన్న విషయాన్ని గుర్తుచేసిన ముఖ్యమంత్రి .. రాష్ట్రంలోని 600 మెగావాట్ల (MW) సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ లోనూ మైక్రోసాఫ్ట్ పెట్టుబడి పెట్టిన అంశాన్ని ప్రస్తావిస్తూ హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ పెట్టుబడులను విస్తరిస్తున్నందుకు సత్య నాదెళ్ల కి కృతజ్ఞతలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పనకు అమలు చేస్తున్న ప్రణాళికలు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులను అందుబాటులో ఉంచేందుకు ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సత్య నాదెళ్లకి వివరించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు.

బడుగుల జీవితాల్లో వెలుగులు

- జనం నుంచి వినతులు స్వీకరించిన కొండా మురళి

అక్షరదర్బార్, హనుమకొండ: మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హనుమకొండ రాంనగర్ లోని తన నివాసంలో ఆదివారం ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వారికి భరోసా ఇచ్చారు. ఏ సమస్య ఉన్న ప్రజలు పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని, ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతులు ఎల్లవేళలా అండగా ఉంటారని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు తెలిపారు.

తెలంగాణకు ఆత్మబంధువు

- మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి
- కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్
- శాసనసభలో సీఎం సంతాప తీర్మానం
- మాజీ ప్రధానికి అసెంబ్లీ ఘన నివాళి

అక్షరదర్బార్, హైదరాబాద్ : భారత మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. దేశంలో ఉపాధి హామీ, ఆర్టీఐ లాంటి చట్టాలు చేసిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కే దక్కిందన్నారు. ప్రధానిగా పదేళ్లపాటు దేశానికి అత్యుత్తమ సేవలందించారని కొనియాడారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని.. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించిందన్నారు. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడిందన్న సీఎం.. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన స్థానం ఎప్పటికీ శాశ్వతమేనని అన్నారు. ప్రత్యేకంగా ఒక్కరోజు సమావేశమైన తెలంగాణ అసెంబ్లీ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘనంగా నివాళులర్పించింది. శాసనసభలో మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానం సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టి మాట్లాడారు.

బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. ‘దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నాం. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాం అని అన్నారు.